www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న


ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -68 శనివారం 7 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు.

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిని ప్రారంభించిన మోదీ

## ఐక్యతకు, సంకల్పానికి
# ప్రతీక..!



- చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని
- బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన మోదీ
- ఆపరేషన్ సింధూర్ అనంతరం జమ్మూకశ్మీర్ మోదీ తొలి పర్యటన
- అంజి వంతెన, రెండు వందేభారత్ రైళ్లను కూడా ప్రారంభించనున్న ప్రధాని

2లో.



## సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్
# మీనాక్షి కీలక భేటీ..

- గంటపాటు చర్చలు!
- హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశం
- ప్రస్తుత రాజకీయాలు, కేబినెట్ విస్తరణపై ప్రధానంగా చర్చ?
- పీసీసీ కమిటీల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావన

2లో.



# తగ్గనున్న రుణభారం

- ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు
- ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్
- నూతన రెపో రేటు 5.5 శాతంగా నిర్ణయం
- ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన కమిటీ భేటీ
- భారత్ వృద్ధి కొనసాగుతుందని ధీమా
- ద్రవ్య విధాన కమిటీలో ఏకగ్రీవంగా ఆమోదం

2లో.

## నాలా ఆక్రమణలు
# క్లియర్ చేస్తాం..!

### హైడ్రా చీఫ్ రంగనాథ్

- సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్లో కూల్చివేతలు షురూ
- షాపులు తొలగించడంతో ప్యాట్నీసెంటర్ రోడ్డు విశాలం
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు, లీడర్లు

హైదరాబాద్, **జూన్6ప్రజావినికిడి:**
వర్షాకాలం ప్రారంభంతో హైడ్రా అధికారులు హైదరాబాద్ సిటీలో నాలాల సమస్యపై ప్రత్యేక దృష్టిసారించారు. నాలాలపై ఆక్రమణలను అరికట్టేందుకు.. ఇప్పటికే ఉన్నవాటిని తొలగించేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. **మిగతాది** 2లో...





## కేటీఆర్‌కు సుప్రీంకోర్టు
# నోటీసులు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై రూ.25 వేల కోట్ల అవినీతి ఆరోపణల వ్యవహారం
- కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ పిటిషన్‌పై విచారణ
- కేటీఆర్‌కు అనుకూలంగా గతంలో హైకోర్టు తీర్పు...
- సుప్రీంలో సవాలు చేసిన సుగుణ
- నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశం

2లో.

# తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం

### బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్ర అన్యాయం
### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన

- అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులకు లేఖలు రాశామని వెల్లడి
- బనకచర్లను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు
- కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిందని విమర్శలు



హైదరాబాద్, **జూన్6ప్రజావినికిడి:**
బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కార నిబంధనలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు, అపెక్స్ కౌన్సిల్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ అభ్యంతరాలను వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఇప్పటికే లేఖలు రాశామని మంత్రి తెలిపారు.కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిపిన సంప్రదింపుల గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనలు తమ వద్దకు రాలేదని, ఒకవేళ వస్తే ంగతాది 2లో...

## ఆ నిర్ణయం క్యాబినేట్
# సబ్ కమిటిదే..

- కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన బీజేపీ ఎంపీ ఈటల
- సమాచారమంతా కేసీఆర్, హరీశ్‌రావు వద్దేనని వెల్లడి
- ఆర్థిక శాఖ పాత్ర చాలా తక్కువని స్పష్టం చేసిన ఈటల
- ప్రాజెక్టు వ్యయం రూ.63 వేల కోట్ల నుంచి రూ.82 వేల కోట్లకు పెరిగిందని వెల్లడి
- కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని హితవు
- ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



## నెలకు రెండుసార్లు
# కేబినెట్ సమావేశాలు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ
- విధాన నిర్ణయాల్లో జాప్యం నివారించేందుకే ఈ చర్యలు




హైదరాబాద్, **జూన్6ప్రజావినికిడి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అనవసర జాప్యాన్ని నివారించి, ప్రభుత్వ కార్యకలాపాలను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.ప్రభుత్వ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం, ప్రతి నెల మొదటి మరియు మూడవ శనివారాల్లో కేబినెట్ సమావేశం జరగనుంది. సాధారణంగా కీలకమైన అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపేందుకు కేబినెట్ సమావేశాలు జరుగుతుంటాయి. అయితే, ఈ సమావేశాలు మరింత తరచుగా జరగడం వల్ల ప్రజా ప్రాముఖ్యత కలిగిన అనేక అంశాలపై త్వరితగతిన చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# నాలా ఆక్రమణలు క్లియర్ చేస్తాం..!

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు నగరంలోని నాలాలపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లో నాలాలపై నిర్మించిన వాణిజ్య సముదాయలను కూల్చివేతలను శుక్రవారం ఉదయం ప్రారంభించారు.కాగా, 70 అడుగుల విస్తీర్ణంలో ఉండాల్సిన నాల కబ్జాలతో 15 నుంచి 18 అడుగులకు పరిమితమైన చోట హైడ్రా చర్యలు చేపట్టింది. నాల ఆక్రమణకు గురి అవ్వడంతో పాయిగ కాలనీ, ప్యాట్నీ కాంపౌండ్, ప్యాట్నీ కాలనీ, విమాన నగర్, బెల్ కాలనీ, ఇందిరమ్మ నగర్ నీట మునుగుతున్నట్టు అంతకు ముందు హైడ్రాకు స్థానికులు ఫిర్యాదులు చేశారు%% ఫిర్యాదులను గురువారం కంటోన్మెంట్ సిఈవో మధుకర్ నాయక్, మున్సిపల్, ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులతో కలసి పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాలా ఆక్రమణలతో వేలాది నివాసాలు నీట మునిగిన పాత చిత్రాలను సెల్ఫోన్లలో రంగనాథ్ కు స్థానికులు చూపించారు.. 70 అడుగులకు పైగా ఉన్న నాలా 55 నుంచి నుంచి 60 అడుగుల మేర ఆక్రమణలు గురి అయినట్టు



నిర్ధారించారు అధికారులు. ఆక్రమణలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు.. అలాగే భవిష్యత్ లో ఆక్రమణలకు గురి కాకుండా వెంటనే హద్దులు నిర్ణయించి నాలకు ఇరువైపులా ప్రహరీలు నిర్మించాలని కంటోన్మెంట్ అధికారులు నిర్ణయించారు. ఇక నేటి ఉదయం నాల ఆక్రమణల కూల్చివేతలు ప్రారంభించింది.. దీంతో అయిదు కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. దశాబ్దాల నరకానికి మోక్షం లభించింది అంటూ సంతోషం వ్యక్తం చేసి హైడ్రా చీఫ్ కు కృతజ్ఞతలు తెలిపారు స్థానికులు.రాబోయే నాలుగు నెలల పాటు నాలాల అంశంపైనే పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. ముఖ్యంగా నగరంలో వరద నీరు తరచుగా నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేకంగా అధ్యయనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా సమస్య మూలాలను కనుగొని, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. నాలాలు, ఇతర నీటి వనరులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు. ముఖ్యంగా నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, వాటిని తక్షణమే తొలగిస్తామని ఆయన తేల్చి చెప్పారు. అయితే, పేదలు నివాసం ఉంటున్న నిర్మాణాల విషయాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, ఆ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, దానికి ఉదాహరణగా రసూల్‌పురా నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తు చేశారు. నగరంలో నాలాల వ్యవస్థను పరిరక్షించి, వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తమ ప్రణాళికలు కొనసాగుతాయని ఆయన దృఢంగా చెప్పారు.

# కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై రూ.25 వేల కోట్ల అవినీతి ఆరోపణల వ్యవహారం

హైదరాబాద్, **జూన్6ప్రజావినికిడి:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 వేల కోట్ల అవినీతికి పాల్పడిందంటూ గతంలో తీవ్ర ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆయనపై నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదైంది. అయితే, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువడింది.హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం, ఈ పిటిషన్‌పై ప్రతివాదిగా ఉన్న కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేటీఆర్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

# సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి కీలక భేటీ..

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ శుక్రవారం సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఈ భేటీ జరిగింది. ఇరువురు నేతల మధ్య దాదాపు గంటకు పైగా చర్చలు జరిగాయి.ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, మంత్రివర్గ విస్తరణ అవకాశాలు, అలాగే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ)కి సంబంధించిన వివిధ కమిటీల నియామకం వంటి కీలక అంశాలపై వీరిద్దరూ సమాలోచనలు జరిపినట్లు తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్ గత పది రోజులుగా పార్టీ నేతలతో విస్తృతంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.

# ఆ నిర్ణయం క్యాబినేట్ సబ్ కమిటిదే..

**: కమిషన్ ఎదుట ఈటల రాజేందర్**

హైదరాబాద్, **జూన్6ప్రజావినికిడి:**

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను శుక్రవారం కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ విచారించింది. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు వద్దే ఉండేదని, ఆర్థిక శాఖకు ఇందులో పెద్దగా పాత్ర లేదని స్పష్టం చేశారు.

"కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్ర ఏమీ లేదు" అని ఈటల రాజేందర్ తేల్చిచెప్పారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కోసం కేసీఆర్ కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని, దానికి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఛైర్మన్‌గా వ్యవహరించారని గుర్తుచేశారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకునే మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టారని, అయితే ఆనకట్టల నిర్మాణం అనేది పూర్తిగా సాంకేతిక నిపుణులకు సంబంధించిన అంశమని, దానిపై రాజకీయ నాయకులకు అవగాహన ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రాజెక్టు వ్యయం గురించి ప్రస్తావిస్తూ, "మొదట కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.63 వేల కోట్లతో ప్రతిపాదన చేశారు. తర్వాత అనేక కారణాలతో ప్రాజెక్టు వ్యయం రూ.82 వేల కోట్లకు పెరిగింది" అని ఈటల వివరించారు. కమిషన్ తనను ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు అడిగిందని, కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలపై ఆర్థిక శాఖ ప్రమేయం ఉందా అని ప్రశ్నించిందని తెలిపారు. దీనికి ఆర్థిక శాఖకు ఏమాత్రం సంబంధం లేదని, ఇది పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించిన విషయమని తాను కమిషన్‌కు స్పష్టం చేసినట్లు చెప్పారు."నా కణతపై తుపాకీ పెట్టినా సరే.. నిజమే మాట్లాడతా. తప్పుఒప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారు" అని ఈటల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై అన్ని రిపోర్టులు బయటపెట్టాలని, ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని హితవు పలికారు. ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. "ఈ ప్రాజెక్టు తన మానస పుత్రిక అని కేసీఆర్ వందల సార్లు చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా, ఏ పదవిలో ఉన్నా నైతిక విలువలు పాటించా" అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# సీఎం రాజకీయ కార్యదర్శిపై వేటు, ఇంటెలిజెన్స్ చీఫ్ బదిలీ

## తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం..

చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ దుర్ఘటనకు బాధ్యులని భావిస్తున్న పలువురు కీలక అధికారులపై చర్యలు తీసుకుంటున్న సిద్ధరామయ్య ప్రభుత్వం, తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి కె. గోవిందరాజ్‌ను పదవి నుంచి తొలగించగా, ఇంటెలిజెన్స్ చీఫ్ హేమంత్ నింబాల్కర్‌ను బదిలీ చేసింది.బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం విదితమే. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం, ఇదివరకే గురువారం బెంగళూరు నగర పోలీసు కమిషనర్‌తో పాటు మరికొందరు కీలక పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. ఈ చర్యలు తీసుకున్న మరుసటి రోజే, శుక్రవారం మరో ఇద్దరు ఉన్నతాధికారులపై వేటు వేయడం గమనార్హం.ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజకీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కె. గోవిందరాజ్‌ను తక్షణమే పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా, హేమంత్ నింబాల్కర్‌ను ప్రస్తుత బాధ్యతల నుంచి తప్పించి, బదిలీ చేసింది.

# చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభించిన ప్రధాని

శ్రీనగర్ **జూన్6ప్రజావినికిడి:**

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైలు అనుసంధానం ఇన్నాళ్లకు వాస్తవ రూపం దాల్చిందని ప్రధాని మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో పర్యటించిన ఆయన ఈ సందర్భంగా ప్రపంచంలో ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇన్నాళ్లకు కాశ్మీర్ ప్రజల కల నెరవేరిందని.. ఇది ఐక్యత, సంకల్పానికి చిహ్నంగా ఆయన అభివర్ణించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్టు పూర్తి కావడం పట్ల ప్రశంసలు కురిపించారు, ఇది భారతదేశ మౌలిక సదుపాయాల ప్రయాణంలో ఒక మైలురాయిగా కొనియాడారు. నేటి కార్యక్రమం భారతదేశ ఐక్యత మరియు సంకల్ప శక్తికి ఒక గొప్ప వేడుక అని మోదీ ప్రకటించారు. మాతా వైష్ణో దేవి ఆశీస్సులతో కాశ్మీర్ ఇప్పుడు భారతదేశపు విస్తారమైన రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించామని తెలిపారు.

ఇక ఇదే పర్యటనలో . శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం అందుబాటులోకి రావడంతో ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుందన్నారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుందని పేర్కొన్నారు. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంత్రి యాత్రికులు ఇక సులభంగా దర్శించుకోవచ్చన్నారు మోదీ.

మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ ఒక చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ రైల్వే వంతెనను ప్రారంభించారు. ఈ అద్భుతమైన నిర్మాణంతో కశ్మీర్ లోయ దేశంలోని మిగిలిన ప్రాంతాలతో రైలు మార్గం ద్వారా అనుసంధానమైంది. ఇది ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్టులో అత్యంత కీలకమైన భాగం.ఈ ఉదయం ఉధంపూర్‌లోని వైమానిక దళ కేంద్రానికి చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి చీనాబ్ వంతెన నిర్మించిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఏప్రిల్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా సరిహద్దు దాటి చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' తర్వాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.చీనాబ్ నదిపై నిర్మించిన ఈ వంతెన ఇంజనీరింగ్ అద్భుతంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ వంతెన ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ ఆధారిత (కేబుల్-స్టేయిడ్) రైల్వే వంతెన అయిన అంజి వంతెనను కూడా ప్రారంభించనున్నారు. ఇది కూడా ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుంది.

అంతేకాకుండా, శ్రీ మాతా వైష్ణో దేవి కాట్రా, శ్రీనగర్ మధ్య రెండు కొత్త వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైళ్ల రాకతో, మొత్తం 272 కిలోమీటర్ల పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ (యూఎస్‌బీఆర్ఎల్) ప్రాజెక్ట్ మార్గం పూర్తిగా అందుబాటులోకి వస్తుంది. ఈ పరిణామాలు జమ్మూకశ్మీర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయని, అలాగే స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని భావిస్తున్నారు. కాశ్మీర్ లోయకు అన్ని కాలాల్లోనూ నిరంతర రవాణా సౌకర్యం కల్పించాలనే దశాబ్దాల కల ఈ ప్రాజెక్టులతో సాకారమవుతోంది.

# తెలంగాణ హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం


(మొదటి పేజి తరువాయి)

అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు" అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఉల్లంఘనలను తాము రాసిన లేఖల్లో సమగ్రంగా వివరించామని తెలిపారు. చట్టవిరుద్ధమైన పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తాము భావించడం లేదని, ఒకవేళ తెలంగాణకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. "తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని మంత్రి ఉద్ఘాటించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఆయన కోరారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 724 టీఎంసీలు కాగా, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం సహకరించింది" అని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన వృధా ఖర్చును ఇతర కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై పెట్టి ఉంటే అవన్నీ పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు."తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల రూ.68 వేల కోట్ల అదనపు భారం పడింది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

# రేవంత్, ఉత్తమ్.. చంద్రబాబుకు దాసోహం అయ్యారు: హరీష్ రావు

హైదరాబాద్,**జూన్6ప్రజావినికిడి:**




సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు.. ఎపి సిఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారని మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటుంటే.. ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా చంద్రబాబు ఇంటికి వెళ్ళి బజ్జీలు తిని వచ్చాడని.. అప్పటినుండి చంద్రబాబుకు ఎదురు చెప్పడం లేదని దుయ్యబట్టారు. కృష్ణా నది జలాల్లో మన వాటాలో ఉండే 65 టీఎంసిల నీళ్ళు వాడుకోకుండా.. ఆంధ్రాకు వదిలేస్తున్న చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని హరీష్ రావు మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు ఆడడంలో రేవంత్ రెడ్డిని మించి పోతున్నాడని ఎద్దేవా చేశారు.హరీశ్ రావు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడి సీఎం అయ్యాడు. నేను ఆయనకంటే కంటే తక్కువ అబద్ధాలు ఆడాను.. అందుకే సీఎం కాలేదు అనుకొని ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఎక్కువ అబద్ధాలు ఆడుతున్నాడు. ఉత్తమ్ ని మీడియా వాళ్లు గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి అడిగితే నేను ఇంక ప్రిపేర్ అయ్యి రాలేదు అంటున్నాడు. గతంలో కూడా అసెంబ్లీలో ఇలాగే ప్రిపేర్ అయ్యి రాలేదు అన్నాడు. నీటిపారాదుల శాఖ మంత్రిగా ఇంత అసమర్థతగా ఉంటారా?. కేబినెట్ మీటింగ్ లో బనకచర్ల ప్రాజెక్టు గురించి ఎందుకు మాట్లాడలేదు?. చంద్రబాబు గోదావరి నీళ్లు అక్రమంగా తరలించుకపోతుంటే సుప్రీం కోర్టుకు వెళ్లి ఆపే బాధ్యత మీకు లేదా?. రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ లో ప్రధాన మంత్రిని ఎందుకు ప్రశ్నించలేదు?" అని నిలదీశారు.

# తగ్గనున్న రుణభారం

● ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు

**ఆర్బీఐ కీలక వడ్డీ రేటు 0.50 శాతం కట్**

**జూన్6ప్రజావినికిడి:**

దేశ ప్రజలకు, ముఖ్యంగా రుణ గ్రహీతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) గుడ్ న్యూస్ చెప్పింది. కీలకమైన రెపో రేటును గణనీయంగా తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో కొత్త రేటు 5.5 శాతానికి చేరింది. ఈ నిర్ణయం వల్ల దీర్ఘకాలిక రుణాలు, ముఖ్యంగా గృహ రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐల భారం తగ్గే అవకాశం ఉంది.


**ఏకగ్రీవ నిర్ణయంతో ఆమోదం**

ప్రతి రెండు నెలలకోసారి జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుత ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిరేటు అంచనాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలపై లోతైన చర్చ జరిగిన అనంతరం వడ్డీ రేట్ల తగ్గింపునకు కమిటీ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆర్బీఐ స్పష్టం చేసింది.

**గృహ కొనుగోలుదారులకు ప్రయోజనం**

ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రుణగ్రహీతలకు, ప్రత్యేకించి ఇల్లు కొనాలనుకునే వారికి పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీని ఫలితంగా గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) తగ్గుముఖం పడతాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచి, ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు.ప్రపంచ సవాళ్లున్నా భారత్ వృద్ధిపథంలోనే: ఆర్బీఐ గవర్నర్

ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఇంకా కొంత




బలహీనంగానే ఉందని, ప్రపంచ వాణిజ్య అంచనాలను కూడా తగ్గించారని గుర్తుచేశారు. అయినప్పటికీ, భారతదేశం వేగంగా వృద్ధి చెందుతూనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

"భారతదేశ ఆర్థిక బలానికి ఐదు కీలక రంగాల్లోని పటిష్టమైన ఆర్థిక స్థితిగతులే కారణం. భారత ఆర్థిక వ్యవస్థ స్థానిక, విదేశీ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. మనం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్నాం, భవిష్యత్తులో మరింత వేగంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఈ నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి మరింత దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 7 జూన్ 2025

## తెలంగాణ జాతిపితగా "ఆచార్య జయశంకర్" ను ప్రకటించాలి..

### -రాష్ట్ర విశ్వబ్రాహ్మణ..విశ్వకర్మ సంఘం డిమాండ్..



**ప్రజావినికిడి,(అబిడ్స్):జూన్ 6** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆజన్మాంతం బ్రహ్మచారిగా నిలబడి తెలంగాణ ప్రజల కష్టాలు,కన్నీళ్లు, కడగండ్లు తుడవాడానికి జీవితకాలం పరితపించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని అలాంటి మహనీయుడిని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విశ్వబ్రాహ్మణ..విశ్వకర్మ సంఘం డిమాండ్ చేసింది.హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్ మోహన్‌మాట్లాడుతూ, వలసవాద పెత్తనం నుండి తెలంగాణ ప్రజలను విముక్తి చేయడం కోసం నీళ్ళు, నిధులు, నియామకాలు, సామాజిక,ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలలో జరిగిన అసమానతలను, అవమానాలకు తాను నమ్మిన సిద్ధాంతమే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జీవిత పర్యంతం తపించి పోరాడిన వ్యక్తని కొనియాడారు. రాష్ట్ర సాధనలో తెలంగాణ సమాజానికి ఉద్యమానికి దశ,దిశ అంతా ఆచార్యులే వహించారని గుర్తు చేశారు.తాను నమ్మిన సిద్ధాంతం కోసం,వివిధ రాజకీయ పార్టీలు గానీ ఏ ప్రభుత్వాలు ప్రలోభాలు పెట్టినా ఆశించలేదన్నారు. 1934లో జన్మించిన జయశంకర్ 1952 నుండి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్ణాల ఆకాంక్షలకు ప్రతిరూపమైన ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, గౌరవాధ్యక్షులు లాలుకోట వెంకటచారి, కాశాధికారి రాగిఫణి రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే 'రెవెన్యూ' వ్యవస్థ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**నందిగామ మండలం అప్పారెడ్డి గూడలో రెవెన్యూ సదస్సు..**

**కొత్త రెవెన్యూ చట్టం భూభారతితో సమస్యలకు చెక్..**

**హాజరైన మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు..**





**ప్రజావినికిడి,(నందిగామ):**
కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని భూభారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే ఉద్దేశంతో ఆయా గ్రామాల్లో సదస్సులకు శ్రీకారం చుడుతున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" చెప్పారు.షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులనీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలని నిర్ణయించిన సర్కార్, ప్రతి కమతానికి సరిహద్దులతో కూడిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుందనీ గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతోందన్నారు. భూభారతి సదస్సులు ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సమస్యల పరిష్కారం చేసేందుకు అధికారులు గ్రామాలకే వస్తున్నారని అన్నారు. అనేక సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదిక కానున్నాయనీ వివరించారు.పదేళ్ల బీఆర్?ఎస్ సర్కార్ అనాలోచిత నిర్ణయాలతో రైతుల ప్రమేయం లేకుండానే వారు భూ సమస్యల్లో చిక్కుకున్నారని తెలిపారు.రెవెన్యూ వ్యవస్థలో నాడు చోటుచేసుకున్న తప్పులను సరిచేసి, భూ పరిపాలనను సదస్సుల ద్వారా ప్రజల వద్దకే తీసుకెళ్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,జగదీశ్వరప్ప, సురేష్ రెడ్డి రవీందర్ రెడ్డి మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాములు మాజీ వార్డు సభ్యులు గ్రామ రైతులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఆలయాల అభివృద్ధిలో తనవంతు సహాయసహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.

### వీరసముద్రం లో శ్రీ పబ్బతి ఆంజనేయ,బొడ్రాయిధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవం..

### పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(కొందుర్గు):** దేవాలయాల నిర్మాణాలలో అదేవిధంగా అభివృద్ధిలో తనవంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..జిల్లెడ్-చౌదరిగూడ మండలంలోని వీరసముద్రం గ్రామంలో శ్రీ గణపతి,శ్రీ పబ్బతి ఆంజనేయ,శివలింగం, నంది,శ్రీ సీతారాముల, బొడ్రాయి,ధ్వజ స్థంభము నవగ్రహ, ఇత్యాతి దేవత ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ మాజీ సర్పంచ్ నిలమ్మ, ఉమ్మడి కొందుర్గు మండల పిఎసిఎస్ మాజీ చెర్మెన్ పి.వెంకటేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు, మాజీ సర్పంచ్ లు రాణి శ్రీశైలం,మల్లేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వజ్రలింగం,అందె మహేష్,నర్సింలు, మల్లయ్య, అందె భద్రప్ప, మల్లేష్, మల్లయ్య,భీమయ్య, గణపూర్ గోధుమరాసి నర్సింలు, యాదయ్య,మురళి,వెంకన్న,నవీన్ పటేల్,గోపాల్, శ్రీనివాస్,ప్రభాకర్, నర్సింహా,శంకర్,చెందు గౌడ్, భాస్కర్,అయ్యే ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనరగ్ పరిధిలో దారుణం

### ఇద్దరు వృద్ధ దంపతుల దారుణ హత్య

హైదరాబాద్, **జూన్ 6 ప్రజావినికిడి :** హైదరాబాద్‌లో ఇద్దరు వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. ఫిజియోథెరపిస్‌ట్టులుగా వాచ్‌మెన్‌కు చెప్పి ఆ వృద్ధ దంపతుల ఇంట్లోకి వెళ్లిన దుర్మార్గులు అత్యంత కిరాతకంగా వారిని హత్యచేశారు. తీవ్ర సంచలం సృష్టించిన ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి షేక్ అబ్దుల్ (70), ఆయన సతీమణి విశ్రాంత లెక్చరర్ రిజ్వానా బేగం (67)లు 40 రోజుల క్రితం జన చైతన్య ఫేస్2లోని అపార్ట్‌మెంట్‌లోని ఐదవ అంతస్తులో ప్రత్యేకంగా నిర్మించుకున్న డూప్లెక్స్ ఇంట్లోకి వచ్చారు. అంతకు ముందు నగరంలోని రెడ్‌హిల్స్‌లో నివాసం ఉండేవారని తెలిసింది. ఈనెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు అబ్దుల్ నివాసానికి ఫిజియోథెరపి చేయడానికి వచ్చినట్లు- వాచ్‌మెన్‌కు చెప్పారు. దీంతో వాచ్‌మెన్ యజమాని అబ్దుల్‌కు ఫోన్ చేసి విషయం తెలిపాడు. అబ్దుల్ నివాసం ఉంటున్న ఐదవ అంతస్తుకు వెళ్లిన ఇద్దరిలో మాస్క్ ధరించిన వ్యక్తి కొద్ది నిముషాలలోపే కిందకు దిగి వెళ్లిపోయాడు. ఆ తరువాత 40 నిముషాల వ్యవధిలో ఆడ మనిషిగా బురకా ధరించిన వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా అక్కడి నుంచి వెళ్లినట్లు సీసీ టీ-వీలో రికార్డు అయినట్లు పోలీసులు గుర్తించారు. ఇదిలా ఉండగా రాత్రి 8 గంటల సమయంలో వాచ్‌మెన్ యజమానికి అబ్దుల్‌కు ఫోన్ చేయగా, లిఫ్ట్ చేయలేదు. దీంతో వారు నిద్రించి ఉంటారనుకున్న వాచ్‌మెన్ నిమ్మకుండిపోయాడు. ఉదయం 10 గంటల ప్రాంతంలో మంచినీళ్ల తెచ్చుకోవడానికి 5వ అంతస్తుకు వెళ్లిన వాచ్‌మెన్‌కు అబ్దుల్ ఇంటి డోర్లు తీసి ఉండడం గమనించాడు. యజయానికి పిలువగా ఎలాంటి సమాధానం రాకపోవడంతో దర్వాజ వద్దకు వెళ్లి చూడగా ఇంట్లో ఇద్దరు దంపతులు రక్తపు మడుగులో పడి ఉన్నారు. వెంటనే విషయాన్ని అపార్ట్‌మెంట్ వాసులకు తెలుపగా, వారు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. ఇద్దరు అప్పటికే ఇద్దరు దంపతులు రక్తపుమడుగులో మృతి చెందారు. మృతుడు అబ్దుల్ శరీరం పై ఏడు చోట్ల కత్తిపోట్లు ఉండగా, రిజ్వాన్ ఛాతిపై ఒక కత్తిపోటు ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమ్మిత్తం మార్చురీకి తరలించిన పోలీసులు క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపారు.

# సరూర్నగర్ స్టేడియంలో క్రీడాకారులకు

## అదనపు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వంతో మాట్లాడుతా

### క్రీడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది

**సమ్మర్ కోచింగ్ ముగింపు వేడుకలలో మధుయాష్కీ గౌడ్..**

**విద్యార్థులకు మెడల్స్ పంపిణి చేసిన మధుయాష్కీ గౌడ్.**



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు శుక్రవారం రోజు స్టేడియంలో జరిగాయి.టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్ ఫుట్బాల్, జిమ్నాస్టిక్స్,స్విమ్మింగ్, బాడ్మింటన్,బాక్సింగ్, స్కేటింగ్ తదితర క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావుతో కలిసి మధుయాష్కి మెడల్స్ ను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రత్యేక బడ్జెట్ను కేటాయించడం జరిగిందని వివరించారు.స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని వివరించారు.
సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో అదనపు సదుపాయాలు కల్పనకు ఏం చేస్తానని ముఖ్యమంత్రి తో పాటు జిల్లా కలెక్టర్ తోనూ మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా కోచ్ ల కొరత ఉందని..రిటైర్డ్ అయిన వాళ్ళ స్థానంలో కొత్త వారిని నియమించే విషయంలో ప్రభుత్వంతో మాట్లాడుతానని పేర్కొన్నారు.అంతేకాకుండా సరూర్నగర్ స్టేడియంలో జిమ్ పరికరాల ఏర్పాటు చేయిస్తానన్నారు. యోగా శిక్షకులను ఏర్పాటు చేయిస్తామన్నారు.పది రోజుల్లో స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.స్టేడియం చుట్టూ ప్రహరీ నిర్మించే విషయంపై మెట్రో ఎండి ఎన్.వి.ఎస్.రెడ్డి తో మధుయాష్కీ ఈ సందర్భంగా మాట్లాడారు.మధ్యం తరంగా ఆగిపోయిన ప్రహరీని పూర్తిస్థాయిలో నిర్మించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించగా ఎండి కూడా అనుకూలంగా స్పందించి వారి అధికారులను పంపిస్తానని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, కోచ్ అసోసియేషన్ అధ్యక్షులు దంతి వినోద్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ జె.రాజశేఖర్ రెడ్డి కోచ్ లు ఎం.వి ఫణి కిషోర్,స్వర్ణలత, రవీందర్, సైదులు, సాయి రెడ్డి, సమీరా బేగం,రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ పాన్యానా జైపాల్ రెడ్డి నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్,దాము మహేందర్ యాదవ్,శ్రావణ్ గుప్తా, చెరుకు భవాని, కొండోజు శ్రీనివాస్ , రమాకాంత్,బత్తుల మల్లేష్ గౌడ్ , నాగార్జున రెడ్డి,మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# పట్టపగలే చుక్కలు చూస్తారా..?

## అయితే ఫరూక్ నగర్.. షాద్ నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు రండి..







**ఇక్కడ వీళ్లు చేసిందే రిజిస్ట్రేషన్ చట్టం...**

**షాద్ నగర్ ఫరూక్ నగర్ సబ్ రిజిస్ట్రార్ల తీరుపై సర్వత్రా విమర్శలు..**

**అవినీతికి ఆనవాలంగా నిదర్శనం ఈశాఖ..**

**మధ్య వర్తులు దస్తావేజుల లేఖర్లు.. లేకుంటే వీళ్ళకి చుక్కలే..**

**ఏ దస్తావేజు అయినా కొర్రీలు పెట్టడం లేదంటే..**

**ఆపడం అధికారుల నైజం..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రాష్ట్రంలో ఒకే విధానాన్నీ అవాలంభించాలని ఒకే చట్టం అమలు చేయాలి కానీ ఇక్కడ షాద్ నగర్ -ఫరూఖ్ నగర్ సబ్ రిజిష్టర్లు చెప్పిందే చట్టం ఇక్కడ వాళ్లు చేసింది న్యాయం.చేతులు తడపంది ఫైలు ముందుకు కదలదు. అవినీతి అక్రమాలు ఉంటే అంతా ఇంతా కాదు..ఏకంగా మధ్యవర్తులుగా దస్తావేజు లేఖరులని మధ్యన పెట్టి జనాల వద్ద డబ్బులు వాయించేస్తున్నారు. ఏ దస్తావేజుకు ఎంత అన్నది రేట్లు వీళ్లే నిర్ణయించి వాళ్ళ ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నట్లు బాహాటంగా విమర్శలు ఉన్నాయి.

ఏ బాధితుడిని పట్టుకుని అడిగిన ఈ విషయాలను కళ్లకు కట్టినట్టు చూపిస్తారు లేదా వినిపిస్తారు. ఇంత అవినీతి అక్రమాలు జరగడానికి కారణం ఏమిటి..? గతంలో అధికారులు ఎవరైనా డబ్బులు ఇస్తే తీసుకోవడానికి కూడా అటు ఇటు ఆలోచించేవారు కానీ ఇప్పుడు అలా కాదు డైరెక్టా ధరలు నిర్ణయించి వాటిని బట్టి దస్త్రాలను దస్తూరి చేస్తుంటారు.

### అసలు కథ ఏమిటంటే..

షాద్ నగర్ -ఫరుఖ్ నగర్ సబ్ రిజిష్టర్లు ఇద్దరు వీళ్ళు ఇక్కడ జాయిన్ అవ్వగానే ముందు దస్తవేజుల లేఖర్లను పిలిచి రెట్లను నిర్ణయిస్తారు.ఏ దస్తావేజుకు ఎంత వసూలు చేయాలి అని దస్తావేజు లేఖర్లకు హుకుం జారీ చేస్తారు. ఎందుకంటే కొనుగోలు దారులు అమ్మకం దారులు వీళ్ళ దగ్గరే దస్తావేజులు తయారు చేసుకోవడానికి వెళ్తారు.కాబట్టి వీళ్ళ ద్వారా అయితే అనుమాన%శీ% రాదు అని వీళ్ళ ద్వారా డబ్బులు తీసుకుని సాయంత్రం వసూళ్లు చేస్తారు.ఏ దస్తావేజుకు ఎంత అని ఏదయినా దస్తావేజు తీసుకోని వెళ్తే ముందుగానే వీళ్ళకి చూపించాలి లెదు అంటే అపుడే తయారు చేసిన దస్తావేజు తీసుకువెళ్తే అట్టి దస్తావేజుకు కొర్రిలు పెడతారు.రూలు ప్రకారం ఉన్నా దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేస్తారు. కానీ అన్ని రూల్స్ ఉన్నా లేనివి పోనివి కొర్రిలు పెడుతూ రూల్స్ మాట్లాడతారు.. డబ్బులు తీసుకునేటప్పుడు మాత్రం రూల్స్ వర్తించవ్ వీళ్ళకి..

### షాద్ నగర్..ఫరూక్ నగర్ లో వీళ్ళ ధరలు ఇలా..

ఫరూక్ నగర్,షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సొంత చట్టం ప్రకారం నిర్ణయించుకున్న ధరలు చూస్తే అవాక్కు అవుతారు.సేల్ డీడ్ ప్లాటు కు రూ 1000, ఇల్లు కోసం రూ.2000 నుండి ఇల్లును బట్టి గ్రామ కంఠం 5000, సవరణలు 1000 నుండి 10,000వరకు

ఇలా ఒకక్కో దస్తావేజుకు ఒక్కొక ధర నిర్ణయించారు అంటే ఆశ్చర్యపోక తప్పదు.దీని ప్రకారం రోజూ ఏ దస్తావేజు లేకర్లు ఎన్ని చేస్తే సాయంత్రం వాళ్ళ దగ్గర వాళ్ళు ఏర్పాటు చేసుకున్న ప్రయివేయిట్ వ్యక్తి వెళ్లి వసూల్ చేస్తాడు.ఇలా రోజూ వారి వసూల్ నడుస్తుంది ఏ దస్తావేజులు ఆపాలి వీళ్ళకి ఏ దస్తావేజులు ఆపే అధికారం ఉంది

సెక్షన్ 22ఏ ప్రకారం లావుని,భూదాన్, అసైన్డ్ కోర్టు ఉత్తరువులు స్టే,స్టేటస్ కో,ఇంజెక్షన్ ఆర్డర్, వక్ఫ్,దేవాదాయ శాఖ ఇలాంటివి దస్తావేజులు చేయకూడదు.ఒకవేళ చేస్తే కూడ పెండింగ్ పెట్టి జిల్లా రిజిష్టర్ కు అనుమతి తోసుకోవాలి..లేదంటే తిరస్కరించాలి ఇది రూల్. గ్రామంలో రిజిస్ట్రేషన్ గ్రామకంఠం అనగా ఊర్లల్లో అప్పట్లో దస్తావేజులు లేకుండ వారసత్వంగా ఉన్నా ఇండ్లు వాళ్ళ తాతల అనగా వంశపరంగా వచ్చే ఇండ్లు ఇలాంటివి వాటికీ పర్మిషన్లు కానీ దస్తావేజులు కానీ ఉండవు.ఇలాంటి వాటికీ కూడా చాలా బీద వారు వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్ల మీద ఆస్తి మార్పిడి చేసుకోవాలి అంటే అవసరానికి అమ్ముకోవాలి అంటే చాలా వ్యయ ప్రయాసలు పడుతున్నారు.

### అంతేనా..?

### 1908 చట్టం ఎం చెబుతుంది..?

కొనుగోలు దారుడు అమ్మకం దారుడు దస్తావేజును తయారు చేసుకొని వచ్చాక ఎలాంటి పరిస్థతిలో అయినా దస్తావేజు ఆపొద్దు ఒక వేళ ఆపాలి అంటే సెక్షన్ 47 ప్రకారం పెండింగ్ రిఫర్ చేయాలి కానీ ఎపుడో కట్టుకున్న ఇండ్లకు పర్మిషన్లు అడుగుతారు మన అధికారులు. లెదు అంటే దస్తావేజులు అడుగుతారు.చట్టం క్లియర్ గా చెబుతుంది స్టాంప్ డ్యూటీ కరెక్ట్ గా ఉంటే మీరు ఎలాంటి దస్తావేజులు అపడానికి వీలు లెదు అని,కానీ వీళ్ళు ఒక్కకొక్క ఆఫీసులో ఒక్కొక్క విధానాన్నీ అమలు చేస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం వీళ్లు చేసిన చట్ట%శీ% అమలు అవుతుంది. అన్ని రూల్స్ పాటించిన గతంలో వ్యక్తి మార్పిడి దొంగ దస్తావేజులు కూడా అయిన వ్యవహారం కేసులు కూడా నమోదు కాబడ్డాయి. నేరాలకు పాల్పడిన వారు జైలు పాలు కూడా అయినారు.

### గతంలోనే ఎమ్మెల్యే వార్నింగ్..

ఇక్కడ అవినీతి అక్రమాల ఆరోపణలు గతంలో మీడియా ద్వారా వచ్చిన నేపథ్యంలో

మొదట్లో ఇద్దరు సబ్ రిజిష్టర్లకు ఎమ్మెల్యే పిలిచి గట్టిగా హెచ్చరికలు కూడా ఇవ్వడం జరిగింది. ఎవరైనా తమ పేరు చెప్పి వసూళ్లకు పాల్పిడితే బాగుండదు మీరు నాకు తెలియజేయాలి అని కూడా చెప్పారు.ఒకరు ఇద్దరు అధికార పార్టీ ఎమ్మెల్యే పేరు చెప్పుకొని వసూల్ కూడా చేసినారు వాళ్ళకి కూడా గట్టిగ వార్నిగ్ ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. ఈ విషయాల్లో ప్రవర్తన మార్చుకోవాలని లేకపోతే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అప్పట్లోనే ఎమ్మెల్యే అందరిని పిలిచి వార్నింగ్ ఇచ్చారు.పేద ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగజేయవద్దని నిబంధనలో ప్రకారం వ్యవహరించాలని అప్పట్లో ఆదేశించారు. అయినా అధికారుల తీరు మారలేదు.

### ప్రజలు ఎం కోరుకుంటున్నారు అంటే

ఇక్కడ ఏ దస్తావేజు అయినా కొనుగోలు దారుడు అమ్మకం దారుడు రాజిపడి ఇష్ట పూర్వకంగా లావాదేవీలు చేసుకుంటే సబ్ రిజిష్టర్లు మాత్రం లేని పోనీ దస్తావేజులు మరియు ఇతరత్ర దస్తావేజులు అడిగి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మేము అన్ని చూసుకొని ప్రభుత్వానికీ స్టాంప్ డ్యూటీ కరెక్ట్ కట్టుకొని దస్తావేజు మా ఇష్ట పూర్వక%శీ%గా మేము చేసుకొంటే లేని పోనీవి కొర్రీలు పెట్టి విసిగిస్తూ పైసలు వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

### ఇక స్లాట్ విధానము..

కొత్తగా ప్రభుత్వం వచ్చినాక ఈ విధానం తీసుకోని వచ్చింది కానీ స్లాట్ విధానం వచ్చాక కూడా ఇక్కడ పరిస్థితి మారలేదు.వాళ్ళకి నచ్చిన టైంకు ఆఫీసుకు వస్తారు. వాళ్ళు వచ్చే వరకు దస్తావేజులు ఆపుతారు.ఒకరు కూడా సమయాన్ని పాటించరు. వచ్చాక దస్తావేజు చూడడానికి వీళ్ళు చెప్పిన సమయానికి వెళ్ళాలి.. లేదంటే అంతే సంగతులు.రోజూకీ 48 స్లాట్లు పైన కింద ఆఫీసులో సాయంత్రం వేళలో రోజుకి 5 చొప్పున 5గంటల తరువాత మిస్లినేయస్ దస్తావేజులు అనగా స్లాట్ బుక్ కానివి చేయాలనీ ఉంది,కానీ ఒక ఆఫీసులో ఈ విధానాన్నీ నడిపితే ఇంకో ఆఫీసులో ఆలా చేయాలి అంటే నాకేంటి అంటున్నారు..? ఇలా చేయడం వల్ల ప్రభుత్వానికి వచ్చే రాబడి కూడా తగ్గిపోతుంది.

### ఇకపోతే.. రియల్ ఎస్టేట్ పరిస్థితి

రాష్టంలో దాదాపు 2 సంవత్సరాల నుండి రియల్ పరిస్థితి దారుణంగా ఉంది. రేట్లు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి. పనులు లేక చాలా మంది యువత రియల్ ఎస్టేట్ పైన ఆధార పడి ఉన్నారు కానీ ఇపుడు రియల్ ఎస్టేట్ పరిస్థితి లేక దారుణంగా పడిపోయింది.ఇట్టి పరిస్థితిల్లో రిజిస్ట్రేషన్ శాఖలో ఒకప్లాటు కానీ ఇల్లు కానీ రిజిస్ట్రేషన్ కు వస్తే ఇక్కడ ఇంకో డీల్ చేయాల్సి వస్తుందనీ ప్రజలు లబోదిబో అంటున్నారు.

### జిల్లా,రాష్ట్ర అధికారులు ఎంచేస్తున్నారు.

ఇక్కడ ఇంత జరుగుతున్నా అధికారులు తుతూ మాత్రంగా వీళ్ళ పై ఎలాంటి ఛర్యలు ఉండవు.ఎందుకంటే వీళ్ళు కూడా భాగస్వములేనా? అని ప్రజలు బహిరంగ%శీ%గా చర్చికుంటున్నారు.పై అధికారులు పట్టించుకోకుంటే ఏసీబి అధికారులు చర్యలు ఏవి అని సామాన్య జనాలు ప్రశ్నిస్తున్నారు.ఇక్కడ ఎన్నో సార్లు షాద్ నగర్ లో రెవెన్యూ శాఖలో గతంలో 2001 నుండి రెవెన్య మున్సిపల్ శాఖలో ఏసీబికీ పట్టుబడిన వారు ఉన్నారు.2002లో సబ్ రిజిస్ట్రార్ పై కూడా ఏసీబి రైడ్ అయింది.కానీ ప్రయివేట్ వ్యక్తులు తప్పించుకొని అప్పుడు సబ్ రిజిష్టర్ ను కాపాడినారు.ఇపుడు కూడా వీళ్లపై వీళ్ళ బంధువులపై వీళ్ళ ఆస్తులపై నిఘా పెట్టవల్సిన సమయం వచ్చింది అని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ ను ప్రోత్సహించి లావాదేవీలు అయ్యేట్లు చూసి రెవెన్యూ పెంచాలనీ ప్రభుత్వం ఆశిస్తే మొదటికే మోక్షం లేనట్టు ఇక్కడ సబ్ రిజిష్టర్లు మాత్రం దానికి భిన్న%శీ%గావ్యవహరిస్తున్నారు. ఇప్పటికి అయినా వీళ్ళని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వానికి ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండ ప్రజల సమస్యలు పట్టించుకోవాలని రియల్ ఎస్టేట్ ను ప్రోత్సాహిస్తూ ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచాలని మన షాద్ నగర్ నియోజక వర్గాన్ని ఇంకా రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**ముఖ్యఅతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

**బిజెపి మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి**






ప్రజావినికిడి,( కొత్తూరు):శుక్రవారం రోజు కొత్తూరు మండల కేంద్రంలో పెప్పరస్ పోర్ట్ లో భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ దేశం సురక్షంగా,సుభిక్షంగా ఉండాలంటే ప్రపంచంలో నెంబర్ వన్ గా ఎదగాలంటే భారతీయ జనతా పార్టీ ద్వారా సాధ్యపడుతుందని ప్రజలకు తెలపాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మాతృ వందనం పేరుతో ప్రతి కార్యకర్త మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు.రాబోయే యోగా దినోత్సవం అన్ని గ్రామాలలో నిర్వహించేందుకు తగిన కసరత్తును చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ మంగలి రమేష్, ప్రతాప్ రెడ్డి,భావండ్ల మాణిక్యం,రఘుపతి రెడ్డి, వనం శ్రీనివాస్, గణేష్,శివలింగం, నరసింహ, హనుమంతు నాయక్, లింగం నాయక్,జలు కుమార్,శ్రీధర చారి, కిరణ్,రాఘవేంద్ర గుప్తా,విక్రమ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,వరుణ్ గౌడ్,ప్రశాంత్,శ్రావణ్, వనం జంగయ్య, పాముల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..





**ప్రజావినికిడి(నందిగామ):** మండలం శ్రీనివాసులగూడలో గ్రామంలో శ్రీ వీరాంజనేయ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రారెడ్డి నవీన్ శేఖర్ రెడ్డి,జంగ నర్సింహులు, అగ్గనూర్ బస్వ%శీ%, శ్రీకాంత్ రెడ్డి,ముబారక్ అలీ ఖాన్,బచ్చలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫరూక్ నగర్ మండలంలో రెవెన్యూ సదస్సులు..

**కిషన్ నగర్ గుండ్లకుంట..తిమ్మాజి పల్లి గ్రామాల్లో సదస్సులు.. - తహసిల్దార్ పార్థసారథి..**

**డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్.. ఆధ్వర్యంలో**

**పట్టా భూములుగా మార్చండి అంటూ అధికారులకు శ్రీను నాయక్ వినతి..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం కిషన్ నగర్ గుండ్ల కుంట,తిమ్మాజి పల్లి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు జరిగాయి. తహాసిల్దార్ పార్థసారథి,డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో వేరువేరుగా జరిగిన రెవెన్యూ సదస్సులకు పలువురు ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు.

ఆయా విషయాల్లో తప్పుల సవరణలు విరాసత్ తదితర అంశాలలో గ్రామస్తులు అధికారులను సంప్రదించి సలహాలు సూచనలు పొందుతున్నారు. అదేవిధంగా ఫరూక్ నగర్ మండలంలోని కడియాలకుంట తండాలో భూభారతి రెవెన్యూ సదస్సు లో పలు సమస్యలను వెలుగులో వచ్చాయి బూర్గుల గ్రామ రెవెన్యూ పరిధిలో కడియాల కుంట తండా గ్రామంలో సర్వే నంబర్ 887, 889, 890,11,13,14,15,4 ఈ సర్వే నంబర్లో గతంలో రైతుల పట్టా భూమిగా ఉన్న భూమి తర్వాత కాలంలో గత రెవెన్యూ అధికారులు సీలింగ్ భూమిక మార్చారు కాబట్టి ఇట్టి విషయాన్ని మం విషయంపై గ్రామ రైతులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ తో కలిసి ఈ సదస్సులో ఫరూక్ నగర్ డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ను కలసి సమస్యను విన్నవించారు. విచారణ చేసి చేస్తామని డిప్యూటీ తాసిల్దార్ హామీ ఇచ్చారనీ తమ సమస్యలను డిప్యూటీ తాసిల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.గ్రామ పరిధిలోని దాదాపు 100 ఎకరాల పొలం గతంలో కొందరు అధికారులు అత్యాశతో పట్టా భూములను లావోని భూములుగా చిత్రీకరించి ప్రజలను తికమక పెట్టారనీ ఈ భూమి యొక్క రికార్డులను తక్షణమే పరిశీలించిన డిప్యూటీ తాసిల్దార్ ఆనంద్ సింగ్ ఈ భూమి రైతుల యొక్క పట్టా భూములుగా రికార్డులో ఉన్నాయని వివరించడం జరిగిందన్నారు.రైతుల అప్లికేషన్లను తీసుకొని త్వరలో వాటి పరిష్కారాన్ని చేయాలని అధికారికి మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కార్మికులు రైతులు సేవ్య నాయక్ తావు సింగ్ సందీప్ రాజు రమేష్,గోపి రవీందర్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# నాన్ డ్యూటీ లిక్కర్ పట్టివేత..

## 48 మద్యం బాటిల్ల సీజ్..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):జూన్ 6**
నాన్ డ్యూటీ పెయిడ్ పై లిక్కర్ పై ప్రత్యేక దాడులు నిర్వహించడానికి డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ షానవాజ్ ఖాసిం ఇచ్చిన ఆదేశాల మేరకు ఎస్టిఎఫ్, డిటిఎఫ్ టీములు వాస్కోడిగామా రైల్లో తనిఖీలు నిర్వహించి 48 మద్యం బాటిల్లను సీజ్ చేశారు.గోవా నుంచి వచ్చేఈ రైల్లో షాద్నగర్ లో ఎస్ టి ఎఫ్ టీములు రైలు ఎక్కి కాచిగూడ వరకు తనిఖీలు నిర్వహించగా 48 మద్యం బాటిల్లు లభించినట్లు ఎస్ టి ఎఫ్ పోలీసులు తెలిపారు.ఈ దాడిలో ఎస్టిఎఫ్ బి,సి,డి,సి ఐ లు బిక్ష రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజులతో పాటు సికింద్రాబాద్ డిటిఎఫ్ సిఐ 35 మంది సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు.

## హైబిజ్ టీవీ కార్యాలయ సందర్శించిన మిస్ యూనివర్స్ తెలంగాణ.. ఆంధ్రప్రదేశ్ ఫైనలిస్ట్‌లు..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):జూన్ 6,** మిస్ యూనివర్స్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ 2025 పోటీల ఫైనలిస్ట్‌లు 30 మంది ఈ రోజు హైదరాబాద్‌లోని హై బిజ్ టీవీ కార్యాలయాన్ని సందర్శించారు.హై బిజ్ టీవీ ఆతిథ్యం ఇచ్చిన ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్లు మాట్లాడుతూ,తమ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక సమస్యలపై చర్చించారు.మిస్ యూనివర్స్ ఏపీ, తెలంగాణ కార్యక్రమంలో మీడియా పార్టనర్‌గా ఉన్న హైబిజ్ టీవీ కార్యాలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందని కంటెస్టెంట్లు అన్నారు. తెలుగు వారిని ప్రోత్సహించడంలో హైబిజ్ టీవీ చూపిస్తున్న ఆసక్తికి ముగ్ధులయ్యామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిస్ యూనివర్స్ కంటెస్టెంట్లతో పాటు.. ఏపీ డైరెక్టర్ డాక్టర్ సునీతా,మిస్ యూనివర్స్ తెలంగాణ డైరెక్టర్ ప్రసాద్ గారపాటి,ఏపీ కో-ఆర్డినేటర్ నిరుపమా, తెలంగాణ కో-ఆర్డినేటర్ రితీష్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా,హై బిజ్ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.రాజగోపాల్, హై బిజ్ ఎల్ఎల్‌పి ఎమ్.డీ జె.సంధ్యారాణీ, భారతీ సిమెంట్ నుండి మల్లారెడ్డి.. ఫైనలిస్ట్‌లను సన్మానించి,మిస్ యూనివర్స్ కంటెస్టెంట్లు వారి ప్రయాణంలో విజయం సాధించాలని కోరారు. ఇక,జూన్ 7వ తేదీ, హైదరాబాద్‌లోని ఆజీజ్‌నగర్,ధారా రిసార్ట్,కన్వెన్షన్‌లో జరగనున్న గ్రాండ్ ఫినాలేలో ఈ ఫైనలిస్ట్‌లు పోటీపడనున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సరూర్ నగర్ మండలం కొత్త పేట లో గల శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం లో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ,నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ ఆలయ కమిటీ తోట నర్సింహా యాదవ్,వైస్ ప్రెసిడెంట్ తోట కొమురయ్య యాదవ్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోట మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవం..





ప్రజావినికిడి,(కొత్తపేట):
శుక్రవారం రోజు కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ చౌరస్తాలో నాగార్జున మిల్క్ పార్లర్ నూతన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్,స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.అనంతరం వారి చేతుల మీదుగా నూతన మిల్క్ పార్లర్ ప్రారంభించడం జరిగింది. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో నాయకులు మంచి రాజేష్, జంగారెడ్డి,సుందర్ నారాయణ,తోట మహేందర్ యాదవ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు..

### జీవనోపాధికి ఇబ్బంది లేకుండా

### పేదలు ఉన్న చోటే జి౦3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం..

### గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇండ్లు..

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాలలో ఒక కొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ,పట్టణాల్లోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. హైదరాబాద్ కు దూరంగా గతంలో 42 వేల ఇండ్లను నిర్మించగా సుమారు 19 వేల మంది మాత్రమే అక్కడికి వెళ్లారు.ఇటీవల క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన జరుపగా కేవలం 13 వేల మంది మాత్రమే ఆ నివాసాలలో ఉంటున్నట్లు తేలిందన్నారు.ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పట్టణ ప్రాంతాలలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలోని మురికి వాడల్లో పేదలు ఉన్నచోటే జి౦3 పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తొలివిడతలో హైదరాబాద్‌లో 16 మురికివాడలను గుర్తించామని.అలాగే వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ కరీంనగర్ తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.
ఏండ్ల తరబడి నిలువ నీడలేక, తలదాచుకోవడానికి గూడు లేని చెంచులకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు భద్రాచలం,ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు నాలుగు ఐటిడిఎ పరిధిలోగల చెంచు,కొలం,తోటి, కొండరెడ్లకు 13,266 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని అలాగే రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాలకు ఇప్పటికే 8,750 ఇండ్లు మంజూరు చేశామని దీనితో కలిపి గిరిజనులకు ఇంతవరకు 22,016 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ ఇండ్లకు తక్షణమే లబ్దిదారులను గుర్తించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. నిర్మాణంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల నిర్మాణం జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని, దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని అన్నారు.

# బిజెపి రంగారెడ్డి జిల్లా స్థాయి కార్యశాల సమావేశం..







**ప్రజావినికిడి,(నాగోల్):**
రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన,నాగోల్ డివిజన్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాల్లో, పార్టీ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన జిల్లా స్థాయి కార్యశాల సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మోదీ 11 ఏళ్ల విజయవంతమైన పాలనకు గుర్తుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాయకత్వం వహించిన నేతలు, కార్యకర్తలు కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అంశాలుగా 11 సంవత్సరాల మోదీ పాలన
పర్యావరణ పరిరక్షణఅంతర్జాతీయ యోగా దినోత్సవం 50 సంవత్సరాల ఎమర్జెన్సీ విధింపు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవంసహా వివిధ పార్టీ కార్యక్రమాల కార్య ప్రణాళికలలో భాగంగా పార్టీ యొక్క భవిష్యత్ కార్యాచరణ పై జిల్లాస్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రజాసేవ,పారదర్శక పాలనలో కొత్త ఒరవడిని ఏర్పరచింది. ప్రతి బీజేపీ కార్యకర్త గ్రామ స్థాయిలోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజల మధ్యలో నిర్వహించి ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావాలి..అని అన్నారు.రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మోదీ 11ఏళ్ల పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. 50 ఏళ్ల ఎమర్జెన్సీ చీకటి అధ్యాయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి.. శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదానం దేశ సమైక్యతకు నిలువెత్తు ఉదాహరణ.పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలుగా ఇవన్నీ కొనసాగుతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రబారి సుభాష్ చందర్ జీ, అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా కమిటీల కన్వీనర్లు,కో కన్వీనర్లు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ డివిజన్ అధ్యక్షులు,రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు,పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

### ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి.. ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..

### హాజరైన బీఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్..





**ప్రజావినికిడి,(నందిగామ):**ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందిగామ మండలంలోని శ్రీనివాసులగూడ గ్రామంలో ఆంజనేయస్వామి ధజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు మురళీ యాదవ్ మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఈట గణేష్ వంకాయల నారాయణ రెడ్డి,కట్న రవీందర్,విట్టల్, గొర్లపల్లి అశోక్, గోవింద్ అశోక్,పాట్వరి శ్రవణ్,దామోదర్ రెడ్డి,నర్సిములు,చంద్ర రెడ్డి, కట్న శ్రీశైలం,కుమార్ గౌడ్, హన్మంత్ రెడ్డి, రాంరెడ్డి,మొయినోదిన్, ప్రతాప్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కుమ్మరి క్రిష్ణ,ఈదులపల్లి గణేష్ గౌడ్,రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి రెడ్డి,యాదగిరి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,శివ చారి,అబ్బాస్,కొరె రాజు,బండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచండి..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. రావిర్యాల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి బడిబాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..






ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ నియోజక వర్గంలోనీ జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని రావిర్యాల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలను సందర్శించి బడిబాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతో పాటు మన ఊర్లో ఉన్న బడిని మనమే కాపాడుకోవాలని వీర్లపల్లి శంకర్ నాయకులకు, అధ్యాపకులకు సూచించారు.ఈ విద్య సంవత్సరానికి సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.గతంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాములు, అధ్యాపకులు నాయకులుతదితరులు పాల్గొన్నారు..

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లు

## మావోయిస్ట్ మరో అగ్రనేత భాస్కర్ హతం -మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్‌ది ఆదిలాబాద్

రాయ్‌పూర్, **జూన్6ప్రజావినికిడి:**ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు ఆవోలను హతమారుస్తూనే ఉన్నాయి. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. తాజాగా రెండోరోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు- రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు



స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోలు, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మరణించారు. అతడి తలపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు సైతం మృతిచెందిన విషయం విదితమే. ఇదే ప్రాంతంలో భారీగా ఆయుధాలను సైతం భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# సిమ్లా ఒప్పందం రద్దుపై పాక్ మడతపేచీ

## నిర్ణయం తీసుకోలేదన్న విదేశాంగ శాఖ

ఇస్లామాబాద్,**జూన్6ప్రజావినికిడి:**
ఇటీవల పహల్గామ్ దాడి తరవాత భారత్ సిమ్లా ఒప్పందం రద్దుచేస్తూ ప్రకటన చేసింది. అయితే దనీఇని పాక్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మే 8,9,10 తేదీల్లో పాక్ సైన్యం భారత మిలిటరీ బేస్‌లపై దాడికి యత్నించగా.. మన దళాలు తిప్పికొట్టాయి. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌తో 1972లో జరిగిన సిమ్లా ఒప్పందం నుంచి వైదొలగే అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల



ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని పేర్కొన్నారు. దీంతో తాము 1948 నాటి స్థితికి చేరుకొన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ కాస్తా కేవలం కాల్పుల విరమణ రేఖగా భావిస్తామన్నది ఆయన ఉద్దేశం. 1948 భారత్-పాక్ యుద్ధం తర్వాత దీనిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ ఇస్తూ భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయఅని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారత్-పాక్ యుద్ధం తర్వాత ఈ ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం భారత్-పాక్ సంబంధాల నిర్వహణకు సంబంధించిన చర్యలు తీసుకొంటారు. ఈ ఒప్పందం ద్వారా శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని రెండు దేశాలు తీర్మానించాయి. ఇందులో కశ్మీర్ అంశమూ ఉంది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరుదేశాలు మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. జమ్మూ కశ్మీర్‌లో కాల్పుల విరమణ లైన్‌గా నియంత్రణ రేఖను పునర్నిర్వచించడం. దానిని మార్చకూడదన్న నిర్ణయానికి రెండు దేశాలు కట్టుబడటం. బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడంతోపాటు- ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడానికి పాకిస్థాన్ కట్టుబడటం వంటి అంశాలున్నాయి.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

## ఆగస్టు 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ -వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,**జూన్6ప్రజావినికిడి:**
నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరఫున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష పక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు.అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా




నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది.
వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ- తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కూ ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

# నేను పారిపోయాను...దొంగను కాను

## నెటిజన్ల కామెంట్లపై విజయ్మాల్యా స్పందన

లండన్,**జూన్6ప్రజావినికిడి:**
బ్యాంకులకు రూ.వేల కోట్లు- ఎగవేసి విదేశాల్లో దాక్కొన్న బిలియనీర్ విజయ్ మాల్యా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టే తాను భారత్‌ను వీడానని పేర్కొన్నారు. దొంగతనం చేయలేదని.. అసలు దొంగతనం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తాను భారత్ నుంచి పారిపోయానని.. కానీ దొంగను కానని అన్నారు. భారత్ నుంచి వెళ్లిపోయినందుకు నన్ను దేశం నుంచి పారిపోయిన వ్యక్తి అని పిలవండి. కానీ దొంగ అని ముద్ర వేయకండి. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు- విజయ్ మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచీ బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాను తీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ ఆయన ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆర్‌సిబి విజయంతో మాల్యాచేసిన పోస్ట్‌పై వివాదంచెలరేగింది. ఆయన దొంగ అంటూ వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చి ఎగవేతలను కట్టేయాలని సూచించారు. ఈ క్రమంలో మాల్యా స్పందించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే 2016లో నేను భారత్ నుంచి విదేశాలకు వెళ్లాను. కొన్ని కారణాల వల్ల తిరిగి రాలేకపోయాను. ఈ దొంగతనం అనే విషయం ఎక్కడి నుంచి వచ్చింది. భారత్‌లో న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన జీవితం ఉంటుందని హామీ ఇస్తే దేశానికి తిరిగి వచ్చే విషయం గురించి ఆలోచించేవాడిని.. కానీ ఆ విధంగా ఉండదని నాకు తెలుసని మాల్యా అన్నారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ పునర్నిర్మాణ ప్రణాళికతో తాను అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీని సంప్రదించి.. తాను సమస్యల్లో ఉన్నట్లు ఆయనకు చెప్పానని మాల్యా అన్నారు. ఈ ఆర్థిక మాంద్యంలో పని చేయలేనని.. అందుకుగాను కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ విమానాల సంఖ్యను తగ్గించాలని, ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నట్లు- తెలిపానన్నారు. అయితే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవద్దని, బ్యాంకుల నుంచి మద్దతు లభిస్తుందని ప్రణబ్ ముఖర్జీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం పలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను దేశాన్ని వీడాల్సి వచ్చిందని తెలిపారు.

# ఇకనుంచి ఏటా డిఎస్సీ నిర్వహణ : లోకేశ్

అమరావతి,**జూన్6ప్రజావినికిడి:**ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇకనుంచిఏటా డిఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తామన్నారు. శుక్రవారం నుంచి మొదలైన డిఎస్సీ సందర్భంగా ఆయన మాట్లాడారు. పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు చెప్పారు. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహించి టీ-చర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల పక్రియ కూడా ప్రారంభించామన్నారు. మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లు-గా పదోన్నతి కల్పించామని గుర్తు చేశారు. నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ ప్రారంభించినట్లు- వెల్లడించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు.

# దళిత బాలికపై సామూహిక అత్యాచారం

## గర్భం దాల్చడంతో వెలుగులోకి దాష్టీకం

పుట్టపర్తి,**జూన్6ప్రజావినికిడి:** మరో దారుణంవెలుగు చూసింది. మైనర్ బాలికను సామూహిక అత్యాచరంతో గర్భవతిని చేశారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది.అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు- చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు.

--------------

# ఆత్మహత్య చేసుకున్న వైకాపా నాయకుడు

## కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన జగన్

## కుటుంబానికి అండగా ఉంటానని హామీ

అమరావతి,**జూన్6ప్రజావినికిడి:**ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారింది. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# అధికారంలో ఉండగా అన్నీ వెన్నుపోట్లే

## ఇప్పుడు వెన్నుపోటు అంటూ రాజకీయాలా

## వైఎస్ జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

నంద్యాల**జూన్6ప్రజావినికిడి:**
వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు... మద్య నిషేధం పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అంటూ..వైసీపీ పై ఎమ్మెల్యే భూమా అఖిల ఫైర్ అయ్యారు.. వైసీపీ వెన్నుపోటు దినంతో ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. నంద్యాలలో ఏర్పాటు



చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సొంత సోదరికి వెన్నుపోటు పొడిచారు.. సొంత చెల్లిని, తల్లిని బయటికి గెంటేసి జగన్ వారికి వెన్నుపోటు పొడిచారు.. రైతులకు, రాష్ట్రానికి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది వైసీపీ నాయకులే.. వైసీపీ వెన్నుపోటు పొడిచిందనే ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారు.. రఘురామ కృష్ణంరాజును అత్యంత దారుణంగా కొట్టి హింసించి కనీసం మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం కూడా సహకరించలేదు.. అమర్నాథ్ గౌడ్ అనే బాబును అత్యంత దారుణంగా పెట్రోల్ పోసి అంటించి చంపినప్పుడు ఏం చేసింది వైసీపి అని ఆమె ప్రశ్నించారు.
ఏ రోజు అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంలో జీతం తీసుకుంటున్నారని ఎమ్మెల్యే భూమా అఖిల ఆరోపించారు.. వైసీపీ నేతలు నేరాలకు కూడా కులాలు మతాలు తీసుకొస్తున్నారని... ఎంతోమంది ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నా పరామర్శించని జగన్ గంజాయి బ్యాచ్ లను పరామర్శించడానికి వెళ్లారని విమర్శించారు.. వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ గంజాయి పట్టు-కున్న ఒక్క మాట కూడా జగన్ మాట్లాడలేదన్నారు. రెడ్ బుక్కును తలుచుకొని జగన్, వైసీపీ నేతలు భయపడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.. తాము ఇంకా బతికున్నాము అని తెలియజేయడానికే వైసీపీ నాయకులు వెన్నుపోటు- దినం ర్యాలీని చేపట్టారా? అని ప్రశ్నించారు.

--------------

# బాల కార్మికులను గుర్తించాలి

## అలాంటి వారు ఉంటే విముక్తి చేయాలి -పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

విజయవాడ, **జూన్ 6 ప్రజావినికిడి:**
బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మిశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు



సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ- సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు- గుర్తిస్తే ఫోన్:100,1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మిశ అన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్ సి.హెచ్.ఆశారాణి, ఐసిడియస్ పిడి డి. శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ యం.రాజేశ్వరరావు, వాసవ్య మహిళామండలి డా. వి.కీర్తి, సి ఆర్ ఏ ఎఫ్ ప్రతినిధి ప్రభాకర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సభ్యులు ఎ.రమేష్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

## స్పిన్నర్ పీయూశ్ చావ్లా రిటైర్మెంట్



టీమ్ఇండియా సీనియర్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. తాను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్స్టాలో ప్రకటిస్తూ పోస్ట్ షేర్ చేశాడు. కెరీర్?లో తనకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులు, ఐపీఎల్ ఫ్రాంఛైజీలు, అభిమానులకు ఈ సందర్భంగా థాంక్స్ చెప్పాడు.కాగా, 36ఏళ్ల పీయూష్ 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. భారత్ తరఫున మూడు టెస్టులు, 25 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్లో ఎక్కువగా అవకాశాలు దక్కలేదు. అంతర్జాతీయ క్రికెట్?లో పీయూశ్ ఆఖరి మ్యాచ్ ఆడి దశాబ్దం దాటింది. 2012 డిసెంబర్?లో ఇంగ్లాండ్?పై లాస్ట్ మ్యాచ్ అడాడు. టెస్టుల్లో 7, వన్డేల్లో 32, టీ20ల్లో 4 వికెట్లు కూల్చాడు.అయితే అంతర్జాతీయ క్రికెట్?లో రాణించలేకపోయినా, ఫ్రాంఛైజీ క్రికెట్లో పీయూష్ చావ్లా సత్తా చాటుకున్నాడు. ఐపీఎల్? మాత్రం అదరగొట్టాడు. కోల్?కతా నైట్?రైడర్స్, ముంబయి ఇండియన్స్ జట్ల తరఫున ఆడాడు. కెరీర్?లో 192 మ్యాచ్?ల్లో 192 వికెట్లు పడగొట్టాడు. అలాగే 446 ఫస్ట్ క్లాస్ వికెట్లు, 319 టీ20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్లో పలు టీమ్ల తరఫున ఆడాడు. 2012, 2014లో ఐపీఎల్ టైటిల్ గెలిచిన కోల్కతా నైట్ రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

# రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

## యువ క్రికెటర్ శుభ్మన్ గిల్



టీమిండియా క్రికెట్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.గిల్మాట్లాడుతూ,రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్ను స్వీకరించేందుకు తాను సిద్దంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ,వర్క్లోడ్ మేనేజ్మెంట్లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు.కెప్టెన్గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా.ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు.ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం.అని శుభ్మన్ గిల్ చెప్పుకొచ్చాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్తో ఐదు టెస్ట్ల సిరీస్ మొదలవ్వనుంది. ఈ సిరీస్తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కు తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా ఇంగ్లండ్లో పర్యటించనుంది. దాంతో ఈ సిరీస్పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

......

## ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్ మెంట్ కు బిగ్ షాక్ తగిలింది. జూన్ 4 బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి బెంగళూరు పోలీసులు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలేను అరెస్టు చేశారు. నిఖిల్ సోసాలే బెంగళూరు నుండి ముంబైకి బయలుదేరినప్పుడు అరెస్టు జరిగింది. బెంగళూరు విమానాశ్రయంలో ఆయనను అరెస్టు చేశారు.నిఖిల్ తోపాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్ఏ ఎంటర్ టైన్ మెంట్ నెట్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఆర్సీబీ టీమ్ మేనేజ్ మెంట్ నిఖిల్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ విజయోత్సవ ఈవెంట్ను కూడా డీఎన్ఏ సంస్థతో కలిసి ఆయనే కోఆర్డినేట్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన విషయం తెలిసిందే. 50 మందికిపైగా గాయపడ్డారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహణపై చేసిన భిన్నమైన ప్రకటనలే ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమని సోషల్ మీడియాలో చర్చలు మొదలయ్యాయి. అందర్నీ ఏకకాలంలో అనుమతించడం వల్లే ఈ తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. కర్నాటక హైకోర్టు కూడా ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ చేపట్టింది. లక్షలాది మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కోర్టు సూచనతో రాష్ట్ర ప్రభుత్వం తొక్కిసలాట ఘటన దర్యాప్తునకు సీఐడీ పోలీసులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఘటనకు కర్నాటక క్రికెట్ సమాఖ్య, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా అరెస్టులు చోటుచేసుకుంటున్నాయి.

## బుమ్రా ఆడేది 3 టెస్టులే

### టీమిండియా కోచ్ గంభీర్


ముంబై : ఇంగ్లండ్తో జరిగే సిరీస్లో జస్ప్రీత్ బుమ్రా మూడు టెస్ట్ల్లోనే బరిలోకి దిగుతాడని టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. కొత్త సారథి శుభ్మన్ గిల్తో కలిసి గంభీర్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. 'ఐదు టెస్ట్ల్లో ఏ మూడు మ్యాచ్ల్లో బుమ్రా ఆడతాడో మేం ఇంకా నిర్ణయించలేదు. సిరీసలో వచ్చే ఫలితాలను బట్టి బుమ్రాతో చర్చించాక తుది నిర్ణయం తీసుకుంటాం. అయితే తాను అన్ని టెస్ట్లూ ఆడబోవడంలేదని బుమ్రాకు కూడా తెలిసి ఉండొచ్చు' అని గంభీర్ తెలిపాడు. 'బుమ్రా స్థానాన్ని భర్తీ చేయడం కష్టం. అయితే జట్టులో నాణ్యమైన పేసర్లున్నారు. తమకు వచ్చిన అవకాశాలను యువ బౌలర్లు అందిపుచ్చుకోవాలి' అని గంభీర్ అన్నాడు.





## చాహల్ గురించి ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్

2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు ఆర్సీబీ వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్ఫ్రెండ్ మహ్వాష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వాష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్ మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు. ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో కనిపించింది.. ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.' మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు పోరాడుతూనే ఉంది. ఈ సంవత్సరం ఈ జట్టుకు మద్దతుదారుగా ఉండటం గౌరవంగా ఉంది. బాగా ఆడిన వారు, ఈ ఫొటోస్లో ఉన్న ప్రతి ఒక్కరూ నా హృదయానికి దగ్గరగా ఉన్నారు. వచ్చే ఏడాది కలుద్దాం. అలాగే, టైటిల్ గెలుచుకున్నందుకు అభిమానులకు చాలా అభినందనలు..' అని ముగించారు.





## హెచ్సీఏ కమిటీలను కొనసాగించాలి



సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు నేతృత్వంలోని ఏక సభ్య సంఘం నియమించిన సెలక్షన్ కమిటీలు, లీగ్ మ్యాచ్ల పర్యవేక్షణకు హైకోర్టు నియమించిన జస్టిస్ నవీన్రావు నేతృత్వంలోని సూపర్వైజరీ కమిటీని కొనసాగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సీఏ)ను హైకోర్టు ఆదేశించింది. గత ఏడాది నుంచి హెచ్సీఏ ఏజీఎం నిర్వహించలేదని, ఏజీఎం లో నిర్ణయాలు తీసుకునే వరకు పాత సెలక్షన్ కమిటీలను కొనసాగించాలని జై హనుమాన్ క్రికెట్ క్లబ్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు హెచ్సీఏ పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసే వరకు ఈ కమిటీలు యథాతథంగా కొనసాగుతాయని మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది.

### బెంగళూరు తొక్కిసలాట ఘటన...

## కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు



బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు సన్మాన కార్యక్రమం సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ దుర్ఘటనలో 11 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.నైజ హోరాటగారర వేదిక తరఫున ఏఎం వెంకటేశ్ అనే వ్యక్తి కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్లో ఈ ఫిర్యాదు చేశారు. ప్రముఖ క్రికెటర్ అయిన కోహ్లీపై చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు, ఇప్పటికే ఈ ఘటనపై నమోదైన ఎఫ్ఐఆర్తో కలిపి దీనిని కూడా విచారణకు పరిగణనలోకి తీసుకుంటామని వెంకటేశ్ కు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఈ తొక్కిసలాట ఘటనపై కర్ణాటక పోలీసులు ఇప్పటికే నమోదు చేసిన ఎఫ్ఐఆర్లో, ఆర్సీబీ ఫ్రాంచైజీ, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్సీఏ) పాలక కమిటీలు అవసరమైన అనుమతులు లేకుండానే విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాయని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో సెక్షన్ 105 (హత్యతో సమానం కాని నేరపూరిత నరహత్య), 115(2) (స్వచ్ఛందంగా గాయపరచడం), 118(1) (ప్రమాదకర ఆయుధాలు లేదా సాధనాలతో స్వచ్ఛందంగా గాయపరచడం లేదా తీవ్రంగా గాయపరచడం), 118(2) రెడ్విత్ సెక్షన్ 3(5) (ఉమ్మడి ఉద్దేశంతో పలువురు వ్యక్తులు చర్యకు పాల్పడినప్పుడు స్వచ్ఛందంగా తీవ్రంగా గాయపరచడం), 190 (చట్టవిరుద్ధంగా గుమికూడటం), 132 (ప్రభుత్వ ఉద్యోగిని అడ్డుకోవడానికి నేరపూరిత బలప్రయోగం), 125(ఎ) (తప్పుడు అఫిడవిట్ దాఖలు చేయడం), 125(బి) (మానవ ప్రాణాలకు హాని కలిగించే నిర్లక్ష్యపూరిత చర్యలు) ఉన్నాయి.ఇదిలా ఉండగా, తొక్కిసలాట ఘటనకు సంబంధించి కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్లో మరో రెండు అదనపు కేసులు నమోదయ్యాయి. తొక్కిసలాటలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన రోలాండ్ గోమ్స్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆర్సీబీ ఫ్రాంచైజీ, కేఎస్సీఏ, డీఎన్ఏ సంస్థలపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 125(ఎ) కింద కేసు నమోదు చేశారు. "ఆర్సీబీ సోషల్ మీడియాలో పోస్ట్ చూడటంతో వేడుకను చూడటానికి నా స్నేహితులతో కలిసి వచ్చాను. ఓపెన్ బస్లో ఊరేగింపు ఉంటుందని ప్రకటించారు. గేట్ నంబర్ 17 వద్ద లోపలికి వెళుతుండగా భారీగా తోపులాట జరిగింది, దీంతో నా భుజం కీలు జారింది" అని గోమ్స్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఘనంగా అక్కినేని అఖిల్ పెళ్లి.. వివాహ వేడుకలో సినీ తారల సందడి

టాలీవుడ్ యువ కథానాయకుడు అక్కినేని అఖిల్ ఒక ఇంటివాడయ్యారు. తన ప్రియురాలు జైనాబ్ రవ్జీతో కలిసి ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వైభవంగా జరిగిన వేడుకలో ఏడడుగులు నడిచారు. గతేడాది నవంబర్ లో వీరి నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న వివాహాల్లో ఇది ఒకటిగా నిలిచింది. ఈ వివాహ వేడుకకు సినీ పరిశ్రమకు చెందిన పలువురు దిగ్గజాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ దంపతులు, దగ్గుబాటి ఫ్యామిలీ ఈ కార్యక్రమానికి విచ్చేసి, వేడుకకు మరింత శోభను చేకూర్చారు. అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున అక్కినేని, తల్లి అమల






వ్యక్తిగతంగా పలువురు ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానించారు. తెలుగు రాష్ట్రాల సీఎంలను కూడా నాగార్జున దంపతులు స్వయంగా కలిసి ఆహ్వానించడం గమనార్హం. దీనివల్ల ఈ వివాహానికి సినిమా రంగంలోనే కాకుండా, సామాజికంగా కూడా ఎంతటి ప్రాధాన్యత ఉందో స్పష్టమవుతోంది. వధువు జైనాబ్ రవ్జీ ప్రతిభావంతురాలైన ఆర్టిస్ట్, పర్ఫ్యూమర్. ఆమె సృష్టించే ఎక్స్‌ప్రెసివ్ అబ్‌స్ట్రాక్ట్ ఆర్ట్‌వర్క్‌కు మంచి పేరుంది. అలాగే, “ఒన్స్ అపాన్ ది స్కిన్” అనే పేరుతో ఆమె నడుపుతున్న ఫ్రాగ్రెన్స్ బ్లాగ్ కూడా ఎంతో ప్రాచుర్యం పొందింది. హైదరాబాద్‌లో జన్మించిన జైనాబ్, ప్రస్తుతం ముంబైలో నివసిస్తున్నారు. ఆమె ఒక ప్రముఖ వ్యాపారవేత్తల కుటుంబానికి చెందినవారు. అంతేకాకుండా ఎం.ఎఫ్. హుస్సేన్ దర్శకత్వం వహించిన “మీనాక్షి: ఏ టేల్ ఆఫ్ త్రీ సిటీస్” చిత్రంలో కూడా జైనాబ్ చిన్న పాత్రలో నటించారు.

ఇక, అక్కినేని అభిమానులు ఎంతోకాలంగా ఈ పెళ్లి వేడుక వివరాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా వీరి నిశ్చితార్థం ప్రైవేట్‌గా జరగడం, అంతకుముందు 2017లో అఖిల్ ఫ్యాషన్ డిజైనర్ శ్రియా భూపాల్‌తో నిశ్చితార్థం జరిగి, తర్వాత ఇరు కుటుంబాల అంగీకారంతో రద్దు



కావడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ పెళ్లిపై మరింత ఆసక్తి నెలకొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఈ వేడుక అనంతరం, ఈ నెలాఖరులో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో మరో భారీ వేడుకను నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ వివాహానికి దేశవ్యాప్తంగా మీడియాలో విస్తృత ప్రచారం లభించింది. పలువురు శ్రేయోభిలాషులు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు అందిస్తున్నారు.



ఈ జనరేషన్ ప్రేక్షకులకు నమ్రత శిరోద్కర్ కేవలం మహేష్ బాబు భార్యగా మాత్రమే తెలుసు. కానీ రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్తే ఆమె స్థాయి ఏంటో అందరికీ అర్థం అవుతుంది. 1993లో ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకుంది. హిందీలో ఎన్నో సినిమాల్లో నటించి సూపర్ హిట్స్‌ను సైతం అందుకుంది. తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో పాటు పలు సినిమాల్లో నటించింది. మహేష్ బాబుతో ప్రేమలో పడ్డ నమ్రత శిరోద్కర్ ఆయన్ను పెళ్లి చేసుకున్న తర్వాత ఇండస్ట్రీకి దూరం అయింది. ఆమె ఫ్యామిలీ వ్యవహారాలు చూసుకుంటే ఈ జనరేషన్‌కి కేవలం మహేష్ బాబు భార్యగా మాత్రమే గుర్తు ఉండి పోయేలా ఆమె లో ప్రొఫైల్‌ను మెయింటెన్ చేస్తూ


## నమ్రత మేడం సర్ మేడం అంతే..!

వస్తుంది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో నమ్రత తన హద్దులు దాటకుండా, పరిధిలో ఉంటూ అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. చాలా మంది పెళ్లి అయిన హీరోయిన్స్ అందాల ఆరబోత చేస్తూ ఇప్పటికీ వార్తల్లో ఉన్నారు. వారి ఫామ్ కోల్పోయినా కూడా స్కిన్ షో చేయడం ద్వారా వార్తల్లో నిలవాలని ప్రయత్నాలు చేస్తున్న వారు కొందరు ఉన్నారు. కానీ నమ్రత మాత్రం ఎప్పుడూ చాలా హుందగా ప్రవర్తిస్తూ వస్తున్నారు. ఆమె తన గౌరవ, మర్యాదలు కాపాడుకోవడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. నమ్రత భార్య కావడం అనేది మహేష్ బాబు అదృష్టం అంటూ చాలా మంది అభిమానులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నమ్రత ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేసింది. విభిన్నమైన డిజైనర్ ఔట్ ఫిట్‌ను ధరించిన నమ్రత అంతే స్టైలిష్ ఆభరణాలు ధరించడం ద్వారా చాలా ఆకర్షణీయంగా కనిపించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ నమ్రత సొంతం అంటూ ఉంటారు. ఆమె వయసు పెరిగినా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని, మిస్ ఇండియా సమయంలో ఎంత అందంగా ఉందో అంతే అందంగా కనిపిస్తుందని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.




## పవన్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్.. ‘హరిహర వీరమల్లు’ వాయిదా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు బిగ్ షాక్.. మరో వారం రోజుల్లో విడుదల కానున్న ‘హరిహర వీరమల్లు’ వాయిదా పడింది. శుక్రవారం ఈ మూవీని వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ముందుగా ఈ సినిమా జూన్ 12న విడుదల కావాల్సి ఉంది. ఈ క్రమంలో అడ్వాన్స్ బుకింగ్ కూడా ఓపెన్ చేశారు. అయితే, అకస్మాత్తుగా ఈ సినిమాను మరోసారి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించిన నిర్మాణ సంస్థ.. అభిమానులకు షాకిచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా పూర్తి కాలేదని అందుకే మూవీని వాయిదా వేస్తున్నామని.. త్వరలో ట్రైలర్ తోపాటు కొత్త రిలీజ్ డేట్ ను తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు.



## ‘ఆర్‌టి76’షురూ

మాస్ మహారాజా రవితేజ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ల మాస్టర్, దర్శకుడు కిషోర్ తిరుమలతో కలిసి ‘ఆర్‌టి76’ ప్రాజెక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సక్సెస్ ఫుల్ నిర్మాత సుధాక ర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రాబోయే ఈ చిత్రం గురువారం ముహూర్తపు వేడుకతో ఘనంగా ప్రారంభమైంది. దర్శకుడు కిషోర్ తి రుమల, రవితేజ సిగ్నేచర్ స్టయిల్, కామెడీతో కూడిన పూర్తి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ని రాశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ కథలో రవితేజ తనదైన ఎనర్జీతో అలరించనున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ స్టైలిష్ అవతార్‌లో, డిజైనర్ సూట్ ధరించి కనిపిస్తున్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ సీటులో హాయిగా కూర్చున్న అత ను, ముందు సీటుపై ఒక కాలు క్యాజువల్‌గా ఆనించి, ఒక చేతిలో వైన్ బాటిల్, మరో చేతిలో పుస్తకంతో కనిపించడం అదిరిపోయింది. ఇది ఇప్పటివరకు రవితేజ మోస్ట్ స్టైలిష్ లుక్‌ను సూచిస్తుంది. అతను పట్టుకున్న పు స్తకంలో ‘సీ ఇట్ అండ్ సే ఇట్’ స్పానిష్‌లో ఉంది, ఇది అతని పాత్రపై ఆసక్తిని పెంచుతోంది. బ్లాక్‌బస్టర్ ధమా కా కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించిన తర్వాత భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి రవితేజతో మళ్ళీ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్ 16 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రం 2026 సంక్రాంతికి థియేటర్లలో రిలీజ్ కానుంది.



## కొత్త పాటతో ‘లక్ష్మీనరసింహా’ రీ రిలీజ్

%గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ ‘లక్ష్మీ నరసింహా’ మ రోసారి థియేటర్స్‌లో అలరించడానికి వస్తోంది. జ యంత్ సి.పరాన్జీ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత బె ల్లంకొండ సురేష్ నిర్మించిన ఈ చిత్రం 2004లో వి డుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రాన్ని 4కె వర్షన్‌లో జూన్ 8న థియేటర్స్ లో వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రీ రిలీజ్ చేస్తున్నారు. రీ రిలీజ్ వర్షన్‌లో కొ త్త పాట జత చేశారు. ‘మందేసినోడు’ అంటూ సాగే పాటని భీమ్స్ సిసిరోలియో అన్ స్టాపబుల్ వైబ్ తో కంపోజ్ చేశారు. స్వరాగ్ కీర్తన్ హై ఎనర్జీతో పాడిన ఈ సాంగ్ కి ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ మాస్ ని కట్టిపడేసే లిరిక్స్ అందించారు. రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో ఈ సాంగ్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ప్రెస్ మీట్‌లో ని ర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ “21 ఏళ్ల త ర్వాత ‘లక్ష్మీ నరసింహా’ సినిమాని రీ రిలీజ్ చేస్తున్నానంటే నందమూరి అభిమానులకు ఏదో ఒక స్పెషల్, సర్‌ప్రైజ్ ఇవ్వాలి. ఎలాంటి సర్‌ప్రైజ్ అని ఆలోచన వచ్చినప్పుడు.. ఈ సినిమా కోసం ఒక సాంగ్ చేశాం. ఒక సాంగ్ ని షూట్ చేశాం గాని సినిమాలో లేదు. ఆ సాంగ్ ని ఎలాగైనా రీ రిలీజ్ లో యాడ్ చేయాలి అని ఆలోచన వచ్చింది. ప్రసాద్ ల్యాబ్స్‌లో నెగిటివ్ దొరికింది. కానీ సౌండ్ లేదు, కేవలం పిక్చర్ ఉంది. చంద్రబోస్, భీమ్స్ కలిసి ఈ పాటను అద్భుతంగా చేశారు. నందమూరి అభిమానులు ఈ సినిమాని మ ళ్లీ మళ్లీ చూసి పెద్ద హిట్ చేయాలని కోరుతున్నాను”అని అన్నారు.



## రోడ్డు ప్రమాదంలో నటుడు చాకో తండ్రి మృతి



రోడ్డు ప్రమాదంలో నటుడు షైన్ టామ్ చాకో తండ్రి మృతి చెందాడు. ఈ సంఘటన తమిళనాడు రాష్ట్రం పాలకోట్టాయ్ ప్రాంతంలో జరిగింది. దీంతో షైన్ టామ్ ఇంట్లో విషాదం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% నటుడు షైన్ టామ్ చాకో తన తండ్రి, తల్లి, సోదరుడు, కారు డ్రైవర్‌తో కలిసి కారులో వెళ్తున్నాడు. తమిళనాడు సరిహద్దులోని ధర్మపురి శివారులో జాతీయ రహదారిపై లారీ, కారు ఢీకొనడంతో టామ్ తండ్రి సిపి చాకో ఘటనా స్థలంలోనే చనిపోయారు. ఈ ప్రమాదంలో నలుగురు గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## ‘అందాల రాక్షసి’ మళ్లీ వచ్చేస్తోంది




ప్రేక్షకుల మనసుల్ని గెలిచిన కల్ట్ క్లాసిక్ హిట్ ’అందాల రాక్షసి’ మరోసారి అలరించడానికి సిద్ధమైంది. ఈ ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ జూన్ 13న రీ రిలీజ్ కాబోతోంది. నవీన్ చంద్ర, రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహించారు. వారాహి చలనచిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి, ఎస్.ఎస్. రాజమౌళి నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 10, 2012 న విడుదలై ఘన విజయాన్ని సాధించింది. భిన్నమైన ప్రేమ కథ, లోతైన భావోద్వేగాలతో ప్రేక్షకుల మనసులో నిలిచిపోయేలా ఈ సినిమా అద్భుతంగా తెరకెక్కించారు దర్శకుడు హను రాఘవపూడి. రధన్ మ్యూజిక్ ఎవర్ గ్రీన్‌గా నిలిచింది. ఇందులో పాటలన్నీ సూపర్ హిట్‌గా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. ఇప్పుడు ఈ మ్యాజిక్ మళ్లీ బిగ్ స్క్రీన్ పై ఎక్స్‌పీరియన్స్ చేయడానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613